

# 1. వాన



R6M8N3

**అభ్యసన ఫలితాలు :**

- 'వానలు వానలు' గేయం, 'వెలుగు రాకముందె' పద్యాన్ని రాగయుక్తంగా అభినయంతో పాడగలరు. (CG9)
- గేయంలోని దీర్ఘాక్షర పదాలను గుర్తించగలరు. (CG10)
- వర్ణమాలలోని హల్లులకు ' ా ' కలిపి చదవగలరు, రాయగలరు. (CG10)
- అకారం, దీర్ఘాక్షరాల పదాలను చదవగలరు, రాయగలరు. (CG10)
- వాన పడితే పిల్లలు ఏం చేస్తారో సొంతమాటల్లో చెప్పగలరు. (CG9)
- జామకాయ చిత్రాన్ని గీసి రంగులు వేయగలరు. (CG12)
- గబగబ పలకండి. (CG9) ఇది కూడా తెలుసుకోండి. (CG12)

వానలు వానలు వానలు
పారే కొండా కోనలు
చిటపట కురిసే చినుకులు
మిలమిల మెరిసే మెరుపులు
పిల్లల పడవల నడకలు
మనసు నిండుగా వేడుకలు
బెకబెక అరిచే కప్పలు
కిలకిలలాడే చేపలు
వానలు వానలు వానలు
పారే కొండా కోనలు




AP SCERT



https://amaravathiteacher.com

## వినండి - మాట్లాడండి



అ) గేయాన్ని అభినయిస్తూ పాడండి.

ఆ) వర్షం కురిసేటప్పుడు మీరు ఏం చేస్తారు?

ఇ) వర్షంలో తడిస్తే ఏం జరుగుతుంది?

ఈ) కింది చిత్రం చూడండి. మాట్లాడండి.




## చదవండి

**అ) కింది పదాలు చదవండి. వాటిని పాఠంలో గుర్తించి సున్నా '○' చుట్టండి.**

వానలు     నడక     పడవ     చిటపట

**ఆ) కింది చిత్రాన్ని చూడండి. పదం చదవండి. పాఠంలో దీర్ఘం ( ా ) ఉన్న అక్షరాలకు సున్నా '○' చుట్టండి.**




| | |
|---|---|
| వా | న |

వాన



https://amaravathiteacher.com

ఇ) కింది అక్షరాలను తేడా గుర్తిస్తూ చదవండి. గుణింతాల పటంలో గుర్తించండి.





| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| క | కా | ట | టా | ధ | ధా | ర | రా |
| ఖ | ఖా | ఠ | ఠా | న | నా | ల | లా |
| గ | గా | డ | డా | ప | పా | వ | వా |
| ఘ | ఘా | ఢ | ఢా | ఫ | ఫా | శ | శా |
| చ | చా | ణ | ణా | బ | బా | ష | షా |
| ఛ | ఛా | త | తా | భ | భా | స | సా |
| జ | జా | థ | థా | మ | మా | హ | హా |
| ఝ | ఝా | ద | దా | య | యా | ళ | ళా |

ఈ) కింది చిత్రాలు చూడండి. పేర్లు చదవండి.


కాకర


తామర


జామ


వంకాయ

ఉ) కింది పదాలు చదవండి.

| | | | |
|---|---|---|---|
| కాయ | కారం | సాగరం | పాతాళం |
| తార | వారం | వానరం | గంగాళం |
| మామ | దారం | జాగారం | మందారం |
| రామ | పావడా | ఊరగాయ | బంగారం |
| పాప | కాగడా | ఆవకాయ | వానాకాలం |

ఊ) కింది వాక్యాలు చదవండి.

పాట పాట ఏ పాట?
పాట పాట వాన పాట

మాట మాట ఏ మాట?
మాట మాట తాత మాట

హారం హారం ఏ హారం?
హారం హారం ఫలహారం

AP SCERT


https://amaravathiteacher.com

## రాయండి

అ) కింది అక్షరాలకు దీర్ఘం ( ా ) చేర్చి రాయండి.

| అకారం | క | గ | చ | జ | ట | డ | ణ | త | ద | న | ప |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| దీర్ఘం | కా | | | | | | | | | | |

| అకారం | బ | మ | య | ర | ల | వ | శ | ష | స | హ | ళ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| దీర్ఘం | బా | | | | | | | | | | |


ఆ) దీర్ఘం ( ా ) తో వచ్చే అక్షరాలతో పదాలు రాయండి.


తామర ______ ______ ______

______ ______ ______ ______

## సృజనాత్మకత

ఇ) చిత్రాన్ని గీయండి. రంగులు వేయండి. పేరు రాయండి.





## గబగబ పలకండి

వానలు వచ్చె - పంటలు పండె - రైతులు మెచ్చె.

## ఇది కూడా తెలుసుకోండి

వానలు పడితే వచ్చే లాభాలు, పడకపోతే వచ్చే నష్టాల గురించి తెలుసుకోండి.

AP SCERT




https://amaravathiteacher.com

## నేనేమి నేర్చుకున్నాను?

1. కింది పదాలలో 'దీర్ఘం ( ా )' ఉన్న పదాన్ని గుర్తించండి. ( )

అ) హంస ఆ) వడ ఇ) దారం

2.  చిత్రాన్ని చూసి పదం రాయండి. ------------

3. కింది వానిలో ఎరుపు రంగులో ఉండే పువ్వును గుర్తించండి. ( )

అ) చామంతి ఆ) తామర ఇ) మందారం

4. కింద ఇవ్వబడిన పదాలలో 'గా' (దీర్ఘాక్షర) పదాలను వేరుచేసి రాయండి.

వానరం, బంగారం, కాగడా, సాగరం, గంగాళం, ఊరగాయ

------------- ------------- ---------------

5. మీరు బజారుకు వెళ్ళేటపుడు వాన కురుస్తున్నట్లైతే, అప్పుడు ఏమి చేయాలి? ( )

అ) పూలు కట్టాలి ఆ) గొడుగు వేసుకోవాలి ఇ) రోడ్డుపై మొక్కలు నాటాలి.

6. ఇవ్వబడిన పట్టిక ఆధారంగా మూడు దీర్ఘాక్షర పదాలు రాయండి.

| | | |
|---|---|---|
| తా | త | మం |
| బా | వం | దా |
| ట | కా | రం |
| పా | య | సం |

______________

______________

______________

7. వాన నీరు వృధా కాకుండా ఎలా ఉపయోగించాలో చెప్పండి.

### రంగాలతో (డొమైన్స్) పాఠ్యాంశాల అనుసంధానం:

| రంగాలు (డొమైన్స్) | అంశాలు / భావనలు / కృత్యాలు |
|---|---|
| 1. శారీరక అభివృద్ధి | వాన గేయం అభినయంతో పాడడం, ' ా ' గుణింతాక్షరాలను, పదాలను రాయడం. జామకాయ చిత్రాన్ని గీయడం, రంగులు వేయడం. |
| 2. మేధోభివృద్ధి | వాన గేయం విని పాడడం, ' ా ' గుణింతాక్షరాలతో పదాలు గుర్తించి చదవడం. |
| 3. సామాజిక భావోద్వేగ నైతిక అభివృద్ధి | వాన గేయం పిల్లలందరూ రాగయుక్తంగా పాడడం. |
| 4. భాషాభివృద్ధి | వాన అభినయగేయం పాడడం, చిత్రం గురించి మాట్లాడడం, పదాలు చదవడం, రాయడం. |
| 5. సౌందర్యాత్మక సాంస్కృతిక అభివృద్ధి | వాన గేయం అభినయంతో రాగయుక్తంగా పాడడం, జామకాయ చిత్రాన్ని గీయడం, రంగులు వేయడం. |


AP SCERT



https://amaravathiteacher.com




# 2. చిలకల్లారా చిలకల్లారా!



I4R3B4

**అభ్యసన ఫలితాలు :**

- ‘చింతచెట్టు చిలకల తోటి’, ‘వెలుగు రాకముందె’ పద్యాన్ని రాగయుక్తంగా అభినయంతో పాడగలరు. (CG9)
- గుడి, గుడి దీర్ఘం అక్షరాల ఉచ్ఛారణా బేధాలను గుర్తించగలరు. (CG10)
- ( ి ), ( ీ ) వరకు గల గుణింత అక్షర పదాలను చదవగలరు, రాయగలరు. (CG10)
- మామిడి కాయ చిత్రాన్ని గీసి రంగులు వేయగలరు. (CG12)
- పక్షుల యొక్క రంగులు, వాటి గురించి మాట్లాడగలరు. (CG9)
- గబగబ పలకండి. (CG9) ఇది కూడా తెలుసుకోండి. (CG12)




చింత చెట్టు చిలకల తోటి
ఏమని పలికింది?
చిలకల్లారా చిలకల్లారా
వద్దూ వద్దంది

కొబ్బరి చెట్టు చిలకల తోటి
ఏమని పలికింది?
చిలకల్లారా చిలకల్లారా
వద్దూ వద్దంది

జామ చెట్టు చిలకల తోటి
ఏమని పలికింది?
చిలకల్లారా చిలకల్లారా
రండీ రండంది

మామిడి చెట్టు చిలకల తోటి
ఏమని పలికింది?
చిలకల్లారా చిలకల్లారా
రండీ రండంది

AP SCERT



https://amaravathiteacher.com



## వినండి - మాట్లాడండి





అ) గేయాన్ని అభినయిస్తూ పాడండి.

ఆ) చిలక ముక్కు ఏ రంగులో ఉంటుంది?

ఇ) మీకు తెలిసిన చెట్ల పేర్లు చెప్పండి?

ఈ) ఈ చిత్ర కథను విని ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వండి.



గీతాంజలి, రాజు వాళ్ళ పొలానికి వెళ్ళింది. విరివిగా కాసిన మొక్కజొన్న కంకులను చూసింది. పిచ్చుకలు వాటిపై వాలి తినడం గమనించి సంతోషించింది. తన చుట్టూ ఎగురుతున్న తూనీగలను చూసి ఆనందించింది. అక్కడే కాసేపు సరదాగా గడిపి తిరిగి ఇంటికి క్షేమంగా చేరింది.

1. గీతాంజలి ఎవరి పొలానికి వెళ్ళింది? (    )

   అ) రాము   ఆ) రాజు   ఇ) మామయ్య

2. మొక్కజొన్న కంకులపై ఏ పక్షులు వాలాయి? (    )

   అ) పిచ్చుకలు   ఆ) చిలకలు   ఇ) కాకులు

3. గీతాంజలి వేటిని చూసి ఆనందించింది? (    )

   అ) ఎగురుతున్న ఈగలు   ఆ) ఎగురుతున్న దోమలు   ఇ) ఎగురుతున్న తూనీగలు



## చదవండి



అ) కింది పదాలు చదవండి. వాటిని పాఠంలో గుర్తించి సున్నా '○' చుట్టండి.


పలికింది   రండంది   మామిడి   చిలక   జామ

ఆ) కింది చిత్రాలు చూడండి. పదాలు చదవండి. గుడి ( ి ), గుడి దీర్ఘం ( ీ ) ఉన్న అక్షరాలకు సున్నా ' ○ ' చుట్టండి.



| | | |
|---|---|---|
| చి | ల | క |

చిలక



| | |
|---|---|
| చీ | మ |

చీమ


AP SCERT



https://amaravathiteacher.com

## ఇ) కింది అక్షరాలను తేడా గుర్తిస్తూ చదవండి. గుణింతాల పటంలో గుర్తించండి.







| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| కి | కీ | టి | టీ | ధి | ధీ | రి | రీ |
| ఖి | ఖీ | ఠి | ఠీ | ని | నీ | లి | లీ |
| గి | గీ | డి | డీ | పి | పీ | వి | వీ |
| ఘి | ఘీ | ఢి | ఢీ | ఫి | ఫీ | శి | శీ |
| చి | చీ | ణి | ణీ | బి | బీ | షి | షీ |
| ఛి | ఛీ | తి | తీ | భి | భీ | సి | సీ |
| జి | జీ | థి | థీ | మి | మీ | హి | హీ |
| ఝి | ఝీ | ది | దీ | యి | యీ | ళి | ళీ |

## ఈ) కింది చిత్రాలు చూడండి. పదాలను చదివి జతపరచండి.





మీసం

కిటికి

కాకి

బీరకాయ







## ఉ) కింది పదాలు చదవండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| గిరి | కంకి | గీత | తీరం | గిలక | వినికిడి |
| హరి | బండి | సీత | గీతం | చిలక | పిడికిలి |
| నది | సంచి | పీపా | దీపం | కిరాయి | సీతాఫలం |
| గది | అంజి | సీసా | జీతం | సిపాయి | శీతాకాలం |

## ఊ) కింది వాక్యాలు చదవండి.







ఈగ మిఠాయి చూసింది.

చీమను పిలిచింది.

ఈగ, చీమ కలిసి మిఠాయి తిని ఆనందించాయి.

AP SCERT



https://amaravathiteacher.com

## రాయండి

అ) కింది అక్షరాలకు గుడి, గుడి దీర్ఘం ( ి , ీ ) చేర్చి రాయండి.

| అకారం | క | గ | చ | జ | ట | డ | ణ | త | ద | న | ప |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| గుడి | కి | | | | | | | | | | |
| గుడి దీర్ఘం | కీ | | | | | | | | | | |

| అకారం | బ | మ | య | ర | ల | వ | శ | ష | స | హ | ళ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ి | బి | | | | | | | | | | |
| ీ | బీ | | | | | | | | | | |


ఆ) గుడి ( ి ) , గుడి దీర్ఘం( ీ ) తో వచ్చే అక్షరాలతో పదాలు రాయండి.


కాకి ______ ______ ______

చీమ ______ ______ ______

## సృజనాత్మకత

అ) చిత్రాన్ని గీయండి. రంగులు వేయండి. పేరు రాయండి.






## గబగబ పలకండి

చెట్టు తొర్రలో బుర్రు పిట్ట నిద్రపోయె.

## ఇది కూడా తెలుసుకోండి

పక్షులు, వాటి నివాసాల గురించి తెలుసుకోండి.

APSCERT



https://amaravathiteacher.com

# నేనేమి నేర్చుకున్నాను?

1. ☐ లక ఇచ్చిన పదంలో లోపించిన అక్షరాన్ని గుర్తించండి. (    )

అ) చి ఆ) నే ఇ) జీ

2)  ఇచ్చిన చిత్రానికి సరైన పదం రాయండి.

-----------------

3) కింది వాటిలో పూర్తిగా 'గుడి' ( ి ) అక్షరాలున్న పదం ఏది? (    )

అ) బావి గిలక ఆ) పిడికిలి ఇ) సిపాయి

4) క, కా, ☐ కీ ఇవ్వబడిన 'క' గుణింత క్రమంలో లోపించిన అక్షరం రాయండి.

5) కింది ఖాళీ గళ్ళలో ఉండవలసిన అక్షరాలు ఏవి? (    )

ధర ☐ , మిఠా ☐

అ) ని,ఈ ఆ) తి,రి ఇ) ణి, యి

6) గుడి ( ి ) , గుడి దీర్ఘం ( ీ ) గుణింతాక్షరాలు ఉండేలా ఒక పండు పేరు, కూరగాయ పేరు మరియు పక్షి పేరు రాయండి.

-------------- -------------- --------------

7. వేసవిలో పక్షులకు నీళ్ళు పెట్టడం ఎందుకు అవసరం?

## రంగాలతో (డొమైన్స్)పాఠ్యాంశాల అనుసంధానం:

| రంగాలు (డొమైన్స్) | అంశాలు / భావనలు / కృత్యాలు |
|---|---|
| 1. శారీరక అభివృద్ధి | చింతచెట్టు గేయం అభినయంతో పాడడం, ి, ీ గుణింతాక్షరాలను, పదాలను రాయడం, మామిడికాయ చిత్రాన్ని గీయడం, రంగులు వేయడం. |
| 2. మేధోభివృద్ధి | చింతచెట్టు గేయం విని పాడడం, ి, ీ గుణింతాక్షరాలతో పదాలు గుర్తించి చదవడం. |
| 3. సామాజిక భావోద్వేగ నైతిక అభివృద్ధి | చింతచెట్టు గేయం పిల్లలందరూ రాగయుక్తంగా పాడడం. |
| 4. భాషాభివృద్ధి | చింతచెట్టు అభినయగేయం పాడడం, చిత్రం గురించి మాట్లాడడం, ి, ీ గుణింతాక్షరాలతో పదాలు చదవడం, రాయడం. |
| 5. సౌందర్యాత్మక సాంస్కృతిక అభివృద్ధి | చింతచెట్టు గేయం అభినయంతో రాగయుక్తంగా పాడడం, మామిడికాయ చిత్రాన్ని గీయడం, రంగులు వేయడం. |

AP SCERT



https://amaravathiteacher.com



# 3. పూచిన పూలు



F4T7Z7

**అభ్యసన ఫలితాలు :**

- 'పూచిన పూలు' గేయాన్ని, 'బడికి వెళ్ళుటకును' పద్యాన్ని రాగ యుక్తంగా అభినయంతో పాడగలరు. (CG9)
- కొమ్ము, కొమ్ము దీర్ఘం, ఋత్వం అక్షరాల ఉచ్చారణా బేధాలను గుర్తించగలరు. (CG10)
- ు, ూ, ృ వరకు గల గుణింతాక్షర పదాలను చదవగలరు, రాయగలరు. (CG10)
- రంగు కాగితాలతో కాగితపు పువ్వును తయారు చేయగలరు. (CG12)
- గబగబ పలకండి. (CG9) ఇది కూడా తెలుసుకోండి. (CG12)

పూచిన పూలూ ఏమన్నాయి?
విచ్చిన పూలూ ఏమన్నాయి?
పిల్లల్లారా రమ్మన్నాయి!
చిన్ని కృష్ణునికి ఇమ్మన్నాయి!

రోజా పూలూ ఏమన్నాయి?
జాజీ పూలూ ఏమన్నాయి?
ధృతికీ కృతికీ ఇమ్మన్నాయి!
పూలదండలు గుచ్చమన్నాయి!

బంతిపూలూ ఏమన్నాయి?
చామంతి పూలూ ఏమన్నాయి?
బంతులాటా ఆడమన్నాయి!
గంతులు వేస్తూ పాడమన్నాయి!




AP SCERT



https://amaravathiteacher.com

## వినండి - మాట్లాడండి



అ) గేయాన్ని అభినయిస్తూ పాడండి.

ఆ) మీరు పూలతో ఏం చేస్తారు?

ఇ) మీకు తెలిసిన పూల పేర్లు చెప్పండి?

ఈ) కింది చిత్రాన్ని చూడండి. మాట్లాడండి.



## చదవండి

అ) కింది పదాలు చదవండి. వాటిని పాఠంలో గుర్తించి సున్నా ' ○ ' చుట్టండి.

దండలు  గంతులు  చామంతి  ధృతి  కృతి  పూలు

ఆ) కింది చిత్రాలు చూడండి. పదాలు చదవండి. కొమ్ము ( ు ), కొమ్ము దీర్ఘం ( ూ ), ఋత్వం ( ృ ) ఉన్న అక్షరాలకు సున్నా '○' చుట్టండి.



| గు | డి |
|---|---|

గుడి



| పూ | లు |
|---|---|

పూలు



| గృ | హం |
|---|---|

గృహం



https://amaravathiteacher.com

ఇ) కింది అక్షరాలను తేడా గుర్తిస్తూ చదవండి. గుణింతాల పటంలో గుర్తించండి.





| ు | ూ | ృ |
|---|---|---|
| కు | కూ | కృ |
| ఖు | ఖూ | ఖృ |
| గు | గూ | గృ |
| ఘు | ఘూ | ఘృ |
| చు | చూ | చృ |
| ఛు | ఛూ | ఛృ |
| జు | జూ | జృ |
| టు | టూ | టృ |
| డు | డూ | డృ |


| ు | ూ | ృ |
|---|---|---|
| ఢు | ఢూ | ఢృ |
| ణు | ణూ | ణృ |
| తు | తూ | తృ |
| థు | థూ | థృ |
| దు | దూ | దృ |
| ధు | ధూ | ధృ |
| ను | నూ | నృ |
| పు | పూ | పృ |
| ఫు | ఫూ | ఫృ |
| బు | బూ | బృ |
| భు | భూ | భృ |


| ు | ూ | ృ |
|---|---|---|
| ము | మూ | మృ |
| యు | యూ | యృ |
| రు | రూ | రృ |
| లు | లూ | లృ |
| వు | వూ | వృ |
| శు | శూ | శృ |
| షు | షూ | షృ |
| సు | సూ | సృ |
| హు | హూ | హృ |
| ళు | ళూ | ళృ |

ఈ) కింది చిత్రాలు చూడండి. పేర్లు చదవండి.


బుడగ


సూది


వృక్షం


తూనీగ

APSCERT

ఉ) కింది పదాలు చదవండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| కుడి | సుఖం | సూది | పూలు | తలుపు | శృతి |
| గుడి | ముఖం | దూది | నూలు | నలుపు | కృతి |
| ముడి | తలుపు | కూర | జూలు | మలుపు | ధృతి |
| రాజు | నలుపు | బూర | కూడు | కూడిక | ఆకృతి |
| గాజు | మలుపు | మూర | గూడు | పూడిక | జాగృతి |

ఊ) కింది వాక్యాలు చదవండి.

మామిడి చిగురు వేసింది.

మామిడి పూత పూసింది.



మామిడికాయ కాసింది.

మామిడి పండు పండింది.



https://amaravathiteacher.com

## రాయండి

అ) కింది అక్షరాలకు కొమ్ము ( ు ), కొమ్ము దీర్ఘం ( ూ ), ఋత్వం ( ృ ) చేర్చి రాయండి.

| అకారం | క | గ | చ | జ | ట | డ | ణ | త | ద | న | ప |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| కొమ్ము | కు | | | | | | | | | | |
| కొమ్ము దీర్ఘం | కూ | | | | | | | | | | |
| ఋత్వం | కృ | | | | | | | | | | |

| అకారం | బ | మ | య | ర | ల | వ | శ | ష | స | హ | ళ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| కొమ్ము | బు | | | | | | | | | | |
| కొమ్ము దీర్ఘం | బూ | | | | | | | | | | |
| ఋత్వం | బృ | | | | | | | | | | |

ఆ) ' ు , ూ, ృ ' తో వచ్చే అక్షరాలతో పదాలు రాయండి.

గుడి ______ ______ ______

కూతురు ______ ______ ______

కృషి ______ ______ ______

AP SCERT

## సృజనాత్మకత

అ) రంగు కాగితాలతో పువ్వును తయారు చేయండి.






## గబగబ పలకండి

గులాబీ పువ్వులు పూసెను
పాపాయి నవ్వులు విరిసెను.

## ఇది కూడా తెలుసుకోండి

పూలతో ఏమేమి తయారు చేస్తారో, వాటిని ఎక్కడెక్కడ ఉపయోగిస్తారో తెలుసుకోండి.


https://amaravathiteacher.com

# నేనేమి నేర్చుకున్నాను?

1)  ఇచ్చిన చిత్రం కింది ఏ అక్షరంతో మొదలవుతుంది? ( )

అ) తు ఆ) తే ఇ) తూ

2)  ఇచ్చిన చిత్రాన్ని చూడండి ఋత్వంతో ( ృ ) మొదలయ్యే పదం రాయండి.

-----------------

3) ఖాళీలో ఉండాల్సిన పదం ఏది? మహా --------- ( )

అ) వృక్షం ఆ) జూలు ఇ) రూపాయి

4) ఇవ్వబడిన పదాలను వాటి మొదటి అక్షరాల గుణింతాల క్రమం ఆధారంగా వేరుచేసి రాయండి.

కూడిక, బృందం, గుడి, మృగం, సూది, తులం

| | | |
|---|---|---|
| | | |

5) పదాల అమరిక ఆధారంగా సరైన వాక్యం ఏది? ( )

అ) కావాలి పూజితకు పూతరేకులు. ఆ) మామిడి పూత పూసింది.

ఇ) తేలిక దూది బరువు.

6) పూలదండల తయారీలో ఉపయోగించే రెండు రకాల పూల పేర్లు రాయండి.

_______________________________________

7) పూల మొక్కలను తుంచిపడేస్తున్నప్పుడు మీకేమి అనిపిస్తుంది?

## రంగాలతో (డొమైన్స్)పాఠ్యాంశాల అనుసంధానం:

| రంగాలు (డొమైన్స్) | అంశాలు / భావనలు / కృత్యాలు |
|---|---|
| 1. శారీరక అభివృద్ధి | పూచినపూలు గేయం అభినయంతో పాడడం, ు, ూ, ృ గుణింతాక్షరాలను, పదాలను రాయడం, రంగు కాగితాలతో పువ్వును తయారు చేయడం. |
| 2. మేధోభివృద్ధి | పూచినపూలు గేయం విని పాడడం, ు, ూ, ృ గుణింతాక్షరాలతో పదాలు గుర్తించి చదవడం. |
| 3. సామాజిక భావోద్వేగ నైతిక అభివృద్ధి | పూచినపూలు గేయం పిల్లలందరూ రాగయుక్తంగా పాడడం. |
| 4. భాషాభివృద్ధి | పూచినపూలు అభినయగేయం పాడడం, చిత్రం గురించి మాట్లాడడం, ు, ూ, ృ గుణింతాక్షరాలతో పదాలు చదవడం, రాయడం. |
| 5. సౌందర్యాత్మక సాంస్కృతిక అభివృద్ధి | పూచినపూలు గేయం అభినయంతో రాగయుక్తంగా పాడడం, రంగు కాగితాలతో పువ్వును తయారు చేయడం. |

AP SCERT



https://amaravathiteacher.com




# 4. పరుగు పందెం



## అభ్యసన ఫలితాలు :

- 'కుందేలు, తాబేలు' గేయ కథను, 'బడికి వెళ్ళుటకును' పద్యాన్ని రాగయుక్తంగా అభినయంతో పాడగలరు. (CG9)
- గేయ కథను సొంత మాటల్లో చెప్పగలరు. ఎత్వం, ఏత్వం అక్షరాల ఉచ్ఛారణా బేధాలను గుర్తించగలరు. (CG10)
- వర్ణమాలలోని హల్లులకు ె, ే చేర్చి చదవడం, రాయడం చేయగలరు. (CG10)
- ె, ే వరకు గల గుణింతాక్షర పదాలను చదవగలరు, రాయగలరు. (CG10)
- చేప ఆకారంను ఆకులతో తయారు చేయగలరు, పేరు రాయగలరు. (CG12)
- గబగబ పలకండి. (CG9) ఇది కూడా తెలుసుకోండి. (CG12)


**ె, ే**




కుందేలు తాబేలు
పందెమేసుకున్నాయి
చెరువు నుండి కొండదాక
పరుగెత్తే పందెము!




కుందేలు చెంగు చెంగున
ముందు ముందుకు పోయింది
దారిలోన చల్లనైన
చెట్టు నీడన చేరింది!



కళ్ళుమూసి పడుకుంది
గాఢ నిద్ర పోయింది
నిముసమైన తాబేలు
నిలవకుండా నడిచింది!



కాసేపటికి కుందేలు
మేలుకొని చూసింది
ఇంకేముంది ఇంకేముంది
తాబేలే గెలిచింది!




AP SCERT



https://amaravathiteacher.com

## వినండి - మాట్లాడండి

అ) పాఠం కథను సొంతమాటల్లో చెప్పండి.

ఆ) పాఠం కథలో కుందేలు ఎందుకు ఓడిపోయింది?

ఇ) కుందేలు, తాబేలు ఏం మాట్లాడుకున్నాయి?

ఈ) కింది చిత్రాన్ని చూడండి. మాట్లాడండి.






బేతాళపురం అనే ఊరిలో ఐదుగురు స్నేహితులు ఉండేవారు. వారంతా ఎక్కడికెళ్ళినా కలిసే వెళ్ళేవారు. వారి ఊరి చివరన రెండు పెద్ద చెట్లు ఉండేవి. సెలవు రోజుల్లో స్నేహితులంతా అక్కడే కలిసేవారు. గోనె సంచులు కాళ్ళకు తొడుక్కొని పరుగు పందెం పెట్టుకోవడం అంటే వీరికి చాలా ఇష్టం. వీరి ఐకమత్యాన్ని చూసిన పెద్దలందరూ మెచ్చుకునేవారు.

1. పై స్నేహితుల ఊరి పేరేమిటి? ( )
   అ) వెంకటాపురం ఆ) బేతాళపురం ఇ) శేషాపురం
2. పెద్ద చెట్లు ఎన్ని ఉన్నాయి? ( )
   అ) ఒకటి ఆ) రెండు ఇ) మూడు
3. వీరికి ఏ ఆట అంటే ఇష్టం? ( )
   అ) దాగుడు మూతలు ఆ) బంతాట ఇ) గోనె సంచులతో పరుగుపందెం

AP SCERT

## చదవండి

అ) కింది పదాలు చదవండి. వాటిని పాఠంలో గుర్తించి సున్నా ‘ ◯ ’ చుట్టండి.


కుందేలు తాబేలు చెరువు పందెం చెంగున చేరింది

ఆ) కింది చిత్రాలు చూడండి. పదాలు చదవండి. పాఠంలో ఎత్వం ( ె ) , ఏత్వం ( ే ) ఉన్న అక్షరాలకు సున్నా ‘◯’ చుట్టండి.



| చె | రు | వు |
|---|---|---|

చెరువు



| తా | బే | లు |
|---|---|---|


తాబేలు



https://amaravathiteacher.com

ఇ) కింది అక్షరాలను తేడా గుర్తిస్తూ చదవండి. గుణింతాల పటంలో గుర్తించండి.






| | |
|---|---|
| కె | కే |
| ఖె | ఖే |
| గె | గే |
| ఘె | ఘే |
| చె | చే |
| ఛె | ఛే |
| జె | జే |
| ఝె | ఝే |

| | |
|---|---|
| టె | టే |
| ఠె | ఠే |
| డె | డే |
| ఢె | ఢే |
| ణె | ణే |
| తె | తే |
| థె | థే |
| దె | దే |

| | |
|---|---|
| ధె | ధే |
| నె | నే |
| పె | పే |
| ఫె | ఫే |
| బె | బే |
| భె | భే |
| మె | మే |
| యె | యే |

| | |
|---|---|
| రె | రే |
| లె | లే |
| వె | వే |
| శె | శే |
| షె | షే |
| సె | సే |
| హె | హే |
| ళె | ళే |

ఈ) కింది చిత్రాలు చూడండి. పదాలను చదివి జతపరచండి.



జెండా

తేలు

నెమలి

గేదె



ఉ) కింది పదాలు చదవండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| గెల | తేలు | చేప | గెలుపు | నేరేడు | కేశం |
| నెల | మేలు | వేప | తెలుపు | మారేడు | దేశం |
| వెల | వేలు | నేత | మెరుపు | తేనీరు | వేణువు |
| మెడ | రేఖ | మేత | తెలుగు | శేకూరు | వేషం |
| గెడ | లేఖ | లేత | వెలుగు | చేపలు | మేఘం |

ఊ) కథను చదవండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.

కుందేలు, తాబేలు పరుగు పందెం కాసాయి. కుందేలు పరుగు తీసింది. తాబేలు నడవ సాగింది. కుందేలు కునుకు తీసింది. తాబేలు ఆగకుండ నడిచింది. తాబేలు పందెం గెలిచింది.

1. కుందేలు, తాబేలు ఏ పందెం కాసాయి? ...........................................
2. కునుకు తీసింది ఎవరు? ...........................................
3. పందెం గెలిచింది ఎవరు? ...........................................

AP SCERT



https://amaravathiteacher.com

## రాయండి

అ) కింది అక్షరాలకు ఎత్వం ( ె ) , ఏత్వం ( ే ) చేర్చి రాయండి.

| అకారం | క | గ | చ | జ | ట | డ | ణ | త | ద | న | ప |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ఎత్వం | కె | | | | | | | | | | |
| ఏత్వం | కే | | | | | | | | | | |

| అకారం | బ | మ | య | ర | ల | వ | శ | ష | స | హ | ళ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ఎత్వం | బె | | | | | | | | | | |
| ఏత్వం | బే | | | | | | | | | | |

ఆ) ఎత్వం ( ె ) , ఏత్వం ( ే ) తో వచ్చే అక్షరాలతో పదాలు రాయండి.


నెల ________ ________ ________ ________ ________

తేలు ________ ________ ________ ________ ________

AP SCERT

## సృజనాత్మకత

ఆకులను కింది ఆకారంలో అతికించండి. పేరు రాయండి.



## గబగబ పలకండి

గురిపెట్టి పరుగెత్తి బహుమతిని పట్టు.

## ఇది కూడా తెలుసుకోండి

ఇంటి లోపల, బయట ఆడే ఆటల పేర్లు మరియు ఆటల వల్ల ఉపయోగాలు తెలుసుకోండి.




https://amaravathiteacher.com

# నేనేమి నేర్చుకున్నాను?

1. కింది పదాలలో ఏత్వం ( ే ) గుణింతాక్షరంతో మొదలైన పదాల జత ఏది? (    )

   అ) తేలు, తాబేలు   ఆ) జిలేబి, పేలాలు   ఇ) చేపలు, నేరేడు

2. చిత్రాన్ని చూసి పేరు రాయండి.



______________________

3. నేల మీద ఉంటాను. నీటిలో ఉంటాను.

   నేల మీద నిదానం, నీటిలోన బహువేగం. ఎవరిని? నేనెవరిని? (    )

   అ) తాబేలు   ఆ) చేప   ఇ) కుందేలు

4. కింద ఇచ్చిన వాటిలో ఎత్వం ( ె ), ఏత్వం ( ే ) గుణింతాక్షర పదాలు గుర్తించి రాయండి.

   శాంతి, దేవుడు, బోధన, చెరకు, మారేడు, మైదానం, __________ __________ __________

5. కుందేలు మరియు తాబేలు మధ్య జరిగిన పరుగు పందెం ఆధారంగా ఏమి తెలుసుకోవచ్చు?

   అ) పోటీలో అలసత్వం ఉండకూడదు.   ఆ) కునుకు తీసే వారు గెలుస్తారు. (    )

   ఇ) కుందేలు పరుగు మరియు తాబేలు నడక అనేవి రెండూ సమానమే.

6. 'తె' అక్షరంతో ప్రారంభమయ్యే ఒక రంగు పేరు మరియు ఒక భాష పేరు రాయండి.

   --------------   ----------------

7. పరుగు పందెంలో నీవు గెలిచినప్పుడు నీస్నేహితులతో ఎలా ఉంటావో చెప్పండి.

## రంగాలతో (డొమైన్స్)పాఠ్యాంశాల అనుసంధానం:

| రంగాలు (డొమైన్స్) | అంశాలు / భావనలు / కృత్యాలు |
|---|---|
| 1. శారీరక అభివృద్ధి | పరుగు పందెం గేయం అభినయంతో పాడడం, ె, ే గుణింతాక్షరాలను, పదాలను రాయడం, ఆకులతో చేప ఆకారాన్ని తయారు చేయడం. |
| 2. మేధోభివృద్ధి | పరుగు పందెం గేయం విని పాడడం, ె, ే గుణింతాక్షరాలతో పదాలు గుర్తించి చదవడం. |
| 3. సామాజిక భావోద్వేగ నైతిక అభివృద్ధి | పరుగు పందెం గేయం పిల్లలందరూ రాగయుక్తంగా పాడడం. |
| 4. భాషాభివృద్ధి | పరుగు పందెం అభినయగేయం పాడడం, చిత్రం గురించి మాట్లాడడం, ె, ే గుణింతాక్షరాలతో పదాలు చదవడం, రాయడం. |
| 5. సౌందర్యాత్మక సాంస్కృతిక అభివృద్ధి | పరుగు పందెం గేయం అభినయంతో రాగయుక్తంగా పాడడం, ఆకులతో చేప ఆకారాన్ని తయారు చేయడం. |

AP SCERT



https://amaravathiteacher.com



# 5. కొంటె కోతి




K9W4L1

**అభ్యసన ఫలితాలు :**

- 'కోతిబావ' గేయాన్ని, 'అన్ని దానములను నన్న దానమె' పద్యాన్ని రాగ యుక్తంగా అభినయంతో పాడగలరు. (CG9)
- సరళాక్షరాలకు ొ, ో కలిపి చదవగలరు, రాయగలరు. (CG10)
- ఒత్వం, ఓత్వం అక్షరాల ఉచ్చారణా బేధాలను గుర్తించగలరు. (CG10)
- ొ ,ో వరకు గల గుణింతాక్షర పదాలను, వాక్యాలను చదవగలరు, రాయగలరు. (CG10)
- గొడుగు చిత్రాన్ని గీసి రంగులు వేయగలరు. (CG12)
- గబగబ పలకండి.(CG9) ఇది కూడా తెలుసుకోండి.(CG12)

కోతిబావ నీకు కాస్త కోపమెక్కువ
కొంటెపనులు అంటే నీకు కోరికెక్కువ
పిందెలన్ని తుంచిపెట్ట ప్రీతి ఎక్కువ
కొబ్బరంటె చాలు నీకు ఇష్టమెక్కువ
రొట్టెముక్క చూస్తేనేమొ లొట్టలెక్కువ
దుకాణాలు చూస్తే నీకు దూకుడెక్కువ
గుణములన్ని ఎంచి చూడ కుదురు తక్కువ
గుడి గోపురమెక్కితే గంతు లెక్కువ





AP SCERT



https://amaravathiteacher.com

## వినండి - మాట్లాడండి




అ) గేయాన్ని అభినయంతో పాడండి.

ఆ) పాఠం చిత్రంలో కోతులు ఎక్కడెక్కడ ఉన్నాయి?

ఇ) కోతికి ఇష్టమైనవి ఏవి?

ఈ) మీ ఇంటి పెరట్లోకి కోతులు వచ్చినప్పుడు అవి ఏం చేస్తాయి?

ఉ) కింది చిత్రాన్ని చూడండి. మాట్లాడండి.




AP SCERT

## చదవండి

**అ) కింది పదాలు చదవండి. వాటిని పాఠంలో గుర్తించి సున్నా '○' చుట్టండి.**


కోతి బావ   కొంటె పనులు   దుకాణాలు   కుదురు   గుణము   గుడి

**ఆ) కింది చిత్రాలు చూడండి. పదాలు చదవండి. పాఠంలో ఒత్వం ( ొ ), ఓత్వం ( ో ) ఉన్న అక్షరాలకు సున్నా '○' చుట్టండి.**



| గొ | డు | గు |
|---|---|---|

గొడుగు



| కో | తి |
|---|---|


కోతి



https://amaravathiteacher.com

ఇ) కింది అక్షరాలను తేడా గుర్తిస్తూ చదవండి. గుణింతాల పటంలో గుర్తించండి.






| | |
|---|---|
| కొ | కో |
| ఖొ | ఖో |
| గొ | గో |
| ఘొ | ఘో |
| చొ | చో |
| ఛొ | ఛో |
| జొ | జో |
| ఝొ | ఝో |

| | |
|---|---|
| టొ | టో |
| ఠొ | ఠో |
| డొ | డో |
| ఢొ | ఢో |
| ణొ | ణో |
| తొ | తో |
| థొ | థో |
| దొ | దో |

| | |
|---|---|
| ధొ | ధో |
| నొ | నో |
| పొ | పో |
| ఫొ | ఫో |
| బొ | బో |
| భొ | భో |
| మొ | మో |
| యొ | యో |


| | |
|---|---|
| రొ | రో |
| లొ | లో |
| వొ | వో |
| శొ | శో |
| షొ | షో |
| సొ | సో |
| హొ | హో |
| ళొ | ళో |

ఈ) కింది చిత్రాలు చూడండి. పేర్లు చదవండి.


కొడవలి


బొంగరం


కోడి


టోపి


AP SCERT

ఉ) కింది పదాలు చదవండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| పొద | కోట | తొడుగు | కోడెనాగు | కోలాటం | కొండవాగు |
| రొద | తోట | గొడుగు | కోడికూత | తోరణం | కొండచిలువ |
| కొండ | కోడి | పొడుగు | కోటగోడ | వినోదం | పొడుపుకథ |
| తొండ | జోడి | మోకాలు | కోతితోక | పూలతోట | కోడిపుంజు |
| దొండ | బోడి | శోకాలు | దోమతెర | జోలపాట | గోవిందుడు |

ఊ) కింది వాక్యాలు చదవండి.

తోటలోన తొండ ఉంది.
కొండమీద కోతి ఉంది.
చెరువులోన కొంగ ఉంది.
మడుగులోన మొసలి ఉంది.




కొంగ, కోడి కలిసాయి.
కోతీ మేకను పిలిచాయి.
ఊరి చివరకు చేరాయి.
బొంగరాలాట ఆడాయి.



https://amaravathiteacher.com

## రాయండి

అ) కింది అక్షరాలకు ఒత్వం ( ొ ) , ఓత్వం ( ో ) చేర్చి రాయండి.

| అకారం | క | గ | చ | జ | ట | డ | ణ | త | ద | న | ప |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ఒత్వం | కొ | | | | | | | | | | |
| ఓత్వం | కో | | | | | | | | | | |

| అకారం | బ | మ | య | ర | ల | వ | శ | ష | స | హ | ళ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ఒత్వం | బొ | | | | | | | | | | |
| ఓత్వం | బో | | | | | | | | | | |

ఆ) గళ్ళలోని అక్షరాలతో పదాలు రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| కో | తి | గొ | డు | గు |
| తో | డే | లు | కో | డి |
| సొ | గ | సు | ట | సె |

కోతి ______ ______


______ ______

______ ______

## సృజనాత్మకత

అ) చిత్రాన్ని గీయండి. రంగులు వేయండి. పేరు రాయండి.






## గబగబ పలకండి

కోటపైన కోతి – గోడమీద గోళీ.

## ఇది కూడా తెలుసుకోండి

జంతువుల పేర్లు మరియు వాటి పట్ల మనం ఎలా ప్రవర్తించాలో తెలుసుకోండి.

AP SCERT




https://amaravathiteacher.com

# నేనేమి నేర్చుకున్నాను?

1)  చిత్రానికి సంబంధించిన పదాన్ని గుర్తించండి. ( )

అ) కోతి ఆ) గొడుగు ఇ) గోడ

2)  ఇచ్చిన చిత్రానికి సరిపడే పదం రాయండి. ----------------

3) 'ర' కి 'ఓత్వం' చేర్చగా ఏర్పడు గుణింతాక్షరం ఏది? ( )

అ) ర ఆ) రో ఇ) రా

4) కింది ఇచ్చిన పదాలలో మొదటి అక్షరానికి ఓత్వం ( ో ) చేర్చినచో ఏర్పడే సరైన పదాలు రాయండి.

పలీసు ------------ సమవారం ---------------

5) కింది వాటిలో మనం రోజు తినే ఆహారంకు సంబంధించిన సరైన పదం ఏమిటి? ( )

అ) వరిపొలం ఆ) కొండచిలువ ఇ) జోలపాట

6) కింద ఇవ్వబడిన అక్షరాలను సరైన ఖాళీలలో రాయండి.

( తో, మో, చా )

1)____కాలు 2) ____దేలు 3)____రవ

7) జంతువులను బాధపెట్టకూడదు. ఎందుకో చెప్పండి.

AP SCERT

## రంగాలతో (డొమైన్స్)పాఠ్యాంశాల అనుసంధానం:

| రంగాలు (డొమైన్స్) | అంశాలు / భావనలు / కృత్యాలు |
|---|---|
| 1. శారీరక అభివృద్ధి | కొంటె కోతి గేయం అభినయంతో పాడడం, ా ,ో గుణింతాక్షరాలను, పదాలు రాయడం, గొడుగు చిత్రాన్ని గీయడం, రంగులు వేయడం. |
| 2. మేధోభివృద్ధి | కొంటె కోతి గేయం విని పాడడం, ా ,ో గుణింతాక్షరాలతో పదాలు గుర్తించి చదవడం. |
| 3. సామాజిక భావోద్వేగ నైతిక అభివృద్ధి | కొంటె కోతి గేయం పిల్లలందరూ రాగయుక్తంగా పాడడం. |
| 4. భాషాభివృద్ధి | కొంటె కోతి అభినయగేయం పాడడం, చిత్రం గురించి మాట్లాడడం, ా ,ో గుణింతాక్షరాలతో పదాలు చదవడం, రాయడం. |
| 5. సౌందర్యాత్మక సాంస్కృతిక అభివృద్ధి | కొంటె కోతి గేయం అభినయంతో రాగయుక్తంగా పాడడం, గొడుగు చిత్రాన్ని గీయడం, రంగులు వేయడం. |



https://amaravathiteacher.com


# 6. ఏ ఊరెళదాం?

B8S4EZ

**అభ్యసన ఫలితాలు :**

- 'బండెక్కి మనము' గేయాన్ని, 'అన్ని దానములను నన్ను దానమె' పద్యాన్ని రాగయుక్తంగా అభినయంతో పాడగలరు. (CG9)
- ఐత్వం, ఔత్వం అక్షరాల ఉచ్చారణా బేధాలను గుర్తించగలరు. (CG10)
- ై, ౌ వరకు గల గుణింతాక్షర పదాలను, వాక్యాలను ధారాళంగా చదవగలరు, రాయగలరు. (CG10)
- నౌక చిత్రాన్ని గీయగలరు, రంగులు వేయగలరు. (CG12)
- తెలిసిన ప్రయాణ సాధనాల గురించి మాట్లాడగలరు. (CG9)
- గబగబ పలకండి. (CG9) ఇది కూడా తెలుసుకోండి. (CG12)





బండెక్కి మనము
ఏ ఊరెళదాం?
బండెక్కి మనము
బద్వేలు వెళదాం
సైకిలెక్కి మనము
ఏ ఊరెళదాం?
సైకిలెక్కి మనము
శ్రీశైలం వెళదాం
నౌకెక్కి మనము
ఏ ఊరెళదాం?


నౌకెక్కి మనము
విశాఖ వెళదాం
రైలెక్కి మనము
ఏ ఊరెళదాం?
రైలెక్కి మనము
రేణిగుంట వెళదాం
విమానమెక్కి మనము
ఏ ఊరెళదాం?
విమానమెక్కి మనము
వెయ్యూళ్లెళదాం.

ై, ౌ










AP SCERT



https://amaravathiteacher.com

## వినండి - మాట్లాడండి




అ) గేయాన్ని అభినయంతో పాడండి.

ఆ) పాఠం చిత్రంలో ఏమేమి ఉన్నాయో చెప్పండి.

ఇ) మీరు ఏ ఏ వాహనాలు ఎక్కారు? ఏయే ఊర్లకు వెళ్ళారు?

ఈ) మీకు ఏ వాహనం అంటే ఇష్టం? ఎందుకు?

ఉ) కింది చిత్రాన్ని చూడండి. మాట్లాడండి.




మైలవరం పాఠశాలలోని పిల్లలందరినీ బస్సులో విహార యాత్రకు తీసుకువెళుతున్నారు. పిల్లలందరూ వరుసగా నిలబడి బస్సు ఎక్కుతుండగా ఒక పెద్దావిడ నడవలేక ఇబ్బంది పడుతుంటే ప్రణవి, అంజలి చూసి ఆమె దగ్గరకి వెళ్ళి చేయి పట్టుకుని బస్సు వద్దకు నడిపించారు. అందుకు ఆమె వారిని చల్లగా ఉండమని దీవించింది. ఇది గమనించిన ఉపాధ్యాయులు అందరి ముందు వారిని మంచిపని చేశారని మెచ్చుకున్నారు.

**1. పిల్లలందరూ ఎక్కడకి వెళుతున్నారు?** ( )

అ) ఊరికి ఆ) విహారయాత్రకు ఇ) పాఠశాలకు

**2. పిల్లలు ఎవరిని చూశారు?** ( )


అ) స్నేహితులను ఆ) ఉపాధ్యాయులను ఇ) పెద్దావిడను

**3. ఉపాధ్యాయులు పిల్లల్ని ఎందుకు మెచ్చుకున్నారు?** ( )

అ) మంచిపని చేసినందుకు ఆ) ఆగినందుకు ఇ) బస్సును చూసినందుకు


## చదవండి

**అ) కింది చిత్రాలు చూడండి. పదాలు చదవండి. పాఠంలో ఐత్వం ( ై ), ఔత్వం ( ౌ ) ఉన్న అక్షరాలకు సున్నా '○' చుట్టండి.**



| రై | లు |
|---|---|

రైలు



| నౌ | క |
|---|---|


నౌక

AP SCERT



https://amaravathiteacher.com

ఆ) కింది అక్షరాలను తేడా గుర్తిస్తూ చదవండి. గుణింతాల పటంలో గుర్తించండి.




| | |
|---|---|
| కై | కౌ |
| ఖై | ఖౌ |
| గై | గౌ |
| ఘై | ఘౌ |
| చై | చౌ |
| ఛై | ఛౌ |
| జై | జౌ |
| ఝై | ఝౌ |

| | |
|---|---|
| టై | టౌ |
| ఠై | ఠౌ |
| డై | డౌ |
| ఢై | ఢౌ |
| ణై | ణౌ |
| తై | తౌ |
| థై | థౌ |
| దై | దౌ |

| | |
|---|---|
| ధై | ధౌ |
| నై | నౌ |
| పై | పౌ |
| ఫై | ఫౌ |
| బై | బౌ |
| భై | భౌ |
| మై | మౌ |
| యై | యౌ |

| | |
|---|---|
| రై | రౌ |
| లై | లౌ |
| వై | వౌ |
| శై | శౌ |
| షై | షౌ |
| సై | సౌ |
| హై | హౌ |
| ళై | ళౌ |

ఇ) కింది చిత్రాలు చూడండి. పదాలను చదివి జతపరచండి.




మైకు

టైరు

సైకిలు

గౌను




AP SCERT

ఈ) కింది పదాలు చదవండి.

| | |
|---|---|
| పైరు | జైలు |
| టైరు | మైలు |
| వైరు | రైలు |

| | |
|---|---|
| తైలం | మైనం |
| దైవం | వైనం |
| పైకం | శైవం |

కైకలూరు
మైదుకూరు
నైనవరం
మైలవరం

| | |
|---|---|
| గౌరి | ఔను |
| శౌరి | గౌను |
| చౌక | తౌడు |
| నౌక | దౌడు |

పౌడరు
నౌకరు
గౌరవం
పౌరుషం

నౌకాయానం
చౌకబేరం
కౌతవరం
కౌరవులు

ఉ) కింది పేరా చదవండి. ఖాళీలను పూరించండి.

అనగనగా ఒక రైతు. ఆ రైతుకు ఐదు ఎకరాల పొలం ఉంది. పొలంలో ఆ రైతు బాగా పనిచేసేవాడు. పంటలు బాగా పండించేవాడు. గౌరవంగా బతికేవాడు.



1. పొలంలో ............................ బాగా పనిచేసేవాడు.
2. ............................ బాగా పండించేవాడు.
3. రైతు ............................ గా బతికేవాడు.



https://amaravathiteacher.com

## రాయండి

అ) కింది అక్షరాలకు ఐత్వం ( ై ), ఔత్వం ( ౌ ) చేర్చి రాయండి.

| అకారం | క | గ | చ | జ | ట | డ | ణ | త | ద | న | ప |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ఐత్వం | కై | | | | | | | | | | |
| ఔత్వం | కౌ | | | | | | | | | | |

| అకారం | బ | మ | య | ర | ల | వ | శ | ష | స | హ | ళ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ఐత్వం | బై | | | | | | | | | | |
| ఔత్వం | బౌ | | | | | | | | | | |

ఆ) ఐత్వం ( ై ), ఔత్వం ( ౌ ) తో వచ్చే అక్షరాలతో పదాలు రాయండి.

కైక ________ ________ ________


గౌను ________ ________ ________

## సృజనాత్మకత

అ) చిత్రాన్ని గీయండి. రంగులు వేయండి.

పేరు రాయండి.





## గబగబ పలకండి

మూడు ఎర్రలారీలు, ఆరు నల్లలారీలు.

## ఇది కూడా తెలుసుకోండి

నేల మార్గం / నీటి మార్గం/ వాయు మార్గంలో మనం ప్రయాణించే వాహనాల పేర్లు తెలుసుకోండి.

APSCERT



https://amaravathiteacher.com

## నేనేమి నేర్చుకున్నాను?

1) ఐత్వం ( ై), ఔత్వం ( ౌ) ఉండే పదాలను గుర్తించండి. ( )

అ) కొంటె, కోతి ఆ) కైకేయి, గౌను ఇ) కాకర, నేల

2) ఈ కింది చిత్రానికి తగిన పదం రాయండి.


________________

3) మేరి ముఖానికి ____________ రాసుకుంది. ( )

అ) పైడరు ఆ) అద్దం ఇ) పౌడరు

4) పదాలను జతపరచండి.

ఎ) మౌన 1) బేరం

బి) చౌక 2) పఠనం

5) సముద్రపు ప్రయాణంకు సంబంధించిన పదం ఏది? ( )

అ) కౌరవులు ఆ) గౌళీరాగం ఇ) నౌకాయానం

6) ఐత్వం ( ై ) గుణింతాక్షరంతో మొదలయ్యే రెండు ఊరి పేర్లు రాయండి.

____________ ____________

7. పాఠశాలకు వెళ్ళేటప్పుడు మనం సమయపాలన ఎందుకు పాటించాలి?

## రంగాలతో (డొమైన్స్)పాఠ్యాంశాల అనుసంధానం:

| రంగాలు (డొమైన్స్) | అంశాలు / భావనలు / కృత్యాలు |
|---|---|
| 1. శారీరక అభివృద్ధి | ఏ ఊరెళదాం గేయం అభినయంతో పాడడం, ై, ౌ గుణింతాక్షరాలను, పదాలను రాయడం, నౌక చిత్రాన్ని గీయడం, రంగులు వేయడం. |
| 2. మేధోభివృద్ధి | ఏ ఊరెళదాం గేయం విని పాడడం, ై, ౌ గుణింతాక్షరాలతో పదాలు గుర్తించి చదవడం. |
| 3. సామాజిక భావోద్వేగ నైతిక అభివృద్ధి | ఏ ఊరెళదాం గేయం పిల్లలందరూ రాగయుక్తంగా పాడడం. |
| 4. భాషాభివృద్ధి | ఏ ఊరెళదాం అభినయగేయం పాడడం, చిత్రం గురించి మాట్లాడడం, ై, ౌ గుణింతాక్షరాల పదాలు చదవడం, రాయడం. |
| 5. సౌందర్యాత్మక సాంస్కృతిక అభివృద్ధి | ఏ ఊరెళదాం గేయం అభినయంతో రాగయుక్తంగా పాడడం, నౌక చిత్రాన్ని గీయడం, రంగులు వేయడం. |

AP SCERT



https://amaravathiteacher.com



# 7. అప్పడాలు - బజ్జీలు



**అభ్యసన ఫలితాలు :**

- 'చింతకాయ దప్పళం' గేయాన్ని, 'కష్ట పెట్టబోకు కన్నతల్లి మనసు' పద్యాన్ని రాగయుక్తంగా అభినయంతో పాడగలరు. (CG9)
- 'ప' ఒత్తు 'జ' ఒత్తు పదాలను స్పష్టంగా చదవగలరు, రాయగలరు. (CG10)
- ఒత్తు గల, ఒత్తు లేని పదాల ఉచ్ఛారణలో తేడాలను గుర్తించగలరు. (CG10)
- ఎలాంటి ఆహార పదార్థాలను తినాలో ఎలాంటి ఆహార పదార్థాలను తినకూడదో చెప్పగలరు. (CG9)
- కప్ప చిత్రాన్ని గీసి రంగులు వేయగలరు. (CG12)
- గబగబ పలకండి. (CG9) ఇది కూడా తెలుసుకోండి. (CG12)

ప, జ




చింతకాయ దప్పళం
పప్పు వేసి కలపటం
అప్పడాలు వేపడం
కరకరమని నమలటం
బజ్జీలను తేవడం
బొజ్జ నిండ మెక్కటం
కడుపు నొప్పి రావడం
మంచ మెక్కి దొర్లటం
దుకాణాని కెళ్ళడం
శొంఠికొమ్ము తేవటం
నమిలి నీళ్ళు మింగడం
కడుపునొప్పి పోవటం
బుద్ధితెచ్చు కోవడం







AP SCERT



https://amaravathiteacher.com

## వినండి - మాట్లాడండి



అ) గేయాన్ని అభినయిస్తూ పాడండి.

ఆ) పాఠం చిత్రం చూడండి. ఏమి జరిగిందో చెప్పండి?

ఇ) గేయంలో పిల్లవాడు కడుపునొప్పి వస్తే ఏమి చేశాడు? నీవైతే ఏమి చేస్తావు?

ఈ) మీకు ఇష్టమైన ఆహారపదార్థాల పేర్లు చెప్పండి?

ఉ) కింది చిత్రాన్ని చూడండి. మాట్లాడండి.



AP SCERT

## చదవండి

**అ) కింది పదాలు చదవండి వాటిని పాఠంలో గుర్తించి సున్నా '○' చుట్టండి.**

అప్పడాలు   బొజ్జ   కడుపునొప్పి   బజ్జీ   దప్పళం

**ఆ) కింది చిత్రాలు చూడండి. పదాలు చదవండి. పాఠంలో ప ఒత్తు ( ్ప ) , జ ఒత్తు ( ్జ ) అక్షరాలకు సున్నా '○' చుట్టండి.**



| | | | |
|---|---|---|---|
| అ | ప్ప | డా | లు |

అప్పడాలు



| | | |
|---|---|---|
| బ | జ్జీ | లు |

బజ్జీలు



https://amaravathiteacher.com

**ఇ) కింది చిత్రాలు చూడండి. పేర్లు చదవండి.**


కప్ప


కజ్జికాయలు



గజ్జెలు


బొప్పాయి

**ఈ) కింది పదాలు చదవండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| సజ్జ | అప్పు | సజ్జలు | ఉప్పెన | అప్పడం | పూల సజ్జ |
| బొజ్జ | ముప్పు | గజ్జెలు | చప్పన | దప్పనం | సజ్జ చేను |
| గుజ్జు | కప్పు | మజ్జిగ | రెప్పలు | పంటినొప్పి | తాత బొజ్జ |
| నుజ్జు | ఉప్పు | బుజ్జాయి | మొప్పలు | కడుపునొప్పి | బుజ్జి మేక |
| బుజ్జి | తప్పు | సజ్జ కంకి | అప్పులు | కందిపప్పు | కజ్జికాయలు |
| గజ్జి | ఒప్పు | బుజ్జి పాప | చెప్పులు | రాతిఉప్పు | అరటి బజ్జి |
| బెజ్జం | కప్ప | ఉజ్జయిని | తప్పులు | చెప్పుల జత | మిరప బజ్జి |

**ఉ) కింది గేయం చదవండి.**



బజ్జీలండి బజ్జీలు - వేడి వేడి బజ్జీలు.
కారం కారం బజ్జీలు - మిరపకాయ బజ్జీలు.
నోరూరించే బజ్జీలు - బంగాళదుంప బజ్జీలు.
ఘుమఘుమ లాడే బజ్జీలు - అరటికాయ బజ్జీలు.
అతిగా తింటే ముప్పండి - అందరికీ ఇది చెప్పండి.

**పై గేయం ఆధారంగా కింది వాక్యాలు జతపరచండి.**

| | |
|---|---|
| 1. నోరూరించే బజ్జీలు | అరటికాయ బజ్జీలు. |
| 2. కారం కారం బజ్జీలు | అందరికీ ముప్పు. |
| 3. బజ్జీలు అతిగా తింటే | బంగాళదుంప బజ్జీలు. |
| 4. ఘుమఘుమ లాడే బజ్జీలు | మిరపకాయ బజ్జీలు. |

AP SCERT



https://amaravathiteacher.com

## రాయండి

**అ)** కింది అక్షరాలకు గుణింతాలను చేర్చి రాయండి. వాటితో పదాలు రాయండి.

| గుణింతం | ా | ి | ీ | ు | ూ | ె | ే | ై | ొ | ో | ౌ | ం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ప్ప | ప్పా | | | | | | | | | | | |
| జ్జ | జ్జా | | | | | | | | | | | |

| అప్పడం | పూలసజ్జ |
|---|---|
| ........................ ........................ | ........................ ........................ |
| ........................ ........................ | ........................ ........................ |

**ఆ)** గళ్ళలోని అక్షరాలతో పదాలు రాయండి.

| | | | |
|---|---|---|---|
| స | అ | ప్పు | లు |
| జ్జ | బు | జ్జి | ప్ప |
| లు | మ | గ | రె |

________________ ________________


________________ ________________


________________ ________________

AP SCERT

## సృజనాత్మకత

చిత్రాన్ని గీయండి. రంగులు వేయండి. పేరు రాయండి






## గబగబ పలకండి

బుజ్జి బజ్జీలు తిని బజ్జుంది.

## ఇది కూడా తెలుసుకోండి

మనం రోజు తినే ఆహార పదార్థాలను ఎంతవరకు, ఎప్పుడెప్పుడు తీసుకోవాలో తెలుసుకోండి.




https://amaravathiteacher.com

# నేనేమి నేర్చుకున్నాను?

1) ఇచ్చిన చిత్రాల పేర్లు ఏవి?   (     )

అ) బజ్జీలు, గజ్జెలు    ఆ) బజీలు, గజేలు    ఇ) బజ్జీల్లు, గజ్జెళ్లు

2)  చిత్రాన్ని చూసి సరైన పదం రాయండి.

______________

3) ఒత్తు ( ్జ ) ఆధారంగా వేరుగా ఉన్న పదాన్ని ఎంపిక చేయండి. (     )

అ) డబ్బా    ఆ) పూలసజ్జ    ఇ) మజ్జిగ

4) కింది ఖాళీలను సరైన గుణింతాక్షరాలతో పూరించండి.

ప్ప ప్పా ప్పి ప్పీ ప్పు ______ ప్పె ప్పే ______ ______ ప్పో ______ ప్పం

5) మన కళ్ళకు రక్షణగా ఉండేవి ఏమిటి? (     )

అ) మొప్పలు    ఆ) చెప్పులు    ఇ) రెప్పలు

6) కింది వాక్యాలలో అవసరమైన చోట సరైన ఒత్తు చేర్చి, ఇవ్వబడిన ఖాళీలలో రాయండి.

1) బొపాయి తింటే కంటికి మంచిది. ______________________________

2) బుజాయికి కజికాయలు కావాలి. ______________________________

7) ఆకలి వేసిన వారికి ఆహారం పెట్టడం ఎందుకు మంచి పని చెప్పండి.

## రంగాలతో (డొమైన్స్)పాఠ్యాంశాల అనుసంధానం:

| రంగాలు (డొమైన్స్) | అంశాలు / భావనలు / కృత్యాలు |
|---|---|
| 1. శారీరక అభివృద్ధి | చింతకాయ దప్పళం గేయం అభినయంతో పాడడం, 'ప' ఒత్తు 'జ' ఒత్తు అక్షరాలు, పదాలు రాయడం, కప్ప చిత్రాన్ని గీయడం, రంగులు వేయడం. |
| 2. మేధోభివృద్ధి | చింతకాయ దప్పళం గేయం విని పాడడం, 'ప' ఒత్తు 'జ' ఒత్తు అక్షరాలతో పదాలు గుర్తించి చదవడం. |
| 3. సామాజిక భావోద్వేగ నైతిక అభివృద్ధి | చింతకాయ దప్పళం గేయం పిల్లలందరూ రాగయుక్తంగా పాడడం. |
| 4. భాషాభివృద్ధి | చింతకాయ దప్పళం అభినయగేయం పాడడం, చిత్రం గురించి మాట్లాడడం, 'ప' ఒత్తు 'జ' ఒత్తు పదాలు చదవడం, రాయడం. |
| 5. సౌందర్యాత్మక సాంస్కృతిక అభివృద్ధి | చింతకాయ దప్పళం గేయం అభినయంతో రాగయుక్తంగా పాడడం, కప్ప చిత్రాన్ని గీయడం, రంగులు వేయడం. |

AP SCERT



https://amaravathiteacher.com




# 8. సబ్బు బిళ్ళ



Y2L7K5

## అభ్యసన ఫలితాలు :

- 'కాకి ఎత్తుకెళ్ళే' గేయాన్ని, 'కష్ట పెట్టబోకు కన్నతల్లి మనసు' పద్యాన్ని రాగయుక్తంగా అభినయంతో పాడగలరు.(CG9)
- 'బ' ఒత్తు 'ళ' ఒత్తు పదాలను స్పష్టంగా చదవగలరు, రాయగలరు.(CG10)
- ఒత్తు గల, ఒత్తు లేని పదాల ఉచ్చారణలో తేడాలను గుర్తించగలరు.(CG10)
- సబ్బు యొక్క ఉపయోగాలు గురించి మాట్లాడగలరు.(CG9)
- కళ్ళజోడు చిత్రాన్ని గీసి రంగులు వేయగలరు. (CG12)
- గబగబ పలకండి.(CG9) ఇది కూడా తెలుసుకోండి.(CG12)




కాకి ఎత్తుకెళ్ళె మా సబ్బుబిళ్ళ!
కాకి ఏమిజేయు నా సబ్బుబిళ్ళ!
కాకి కున్నదేమొ ఓ చంటిపిల్ల
ఒళ్ళు రుద్దనేమో ఆ సబ్బుబిళ్ళ
సబ్బు రుద్దగానే ఆ కాకిపిల్ల

మిలమిలా మెరిసింది ఎందువల్ల?
రుద్దుకొనుట ఎందుకో సబ్బుబిళ్ళ?
మురికి పోవడానికీ సబ్బుబిళ్ళ
కాకికీ ముద్దుకదా కాకిపిల్ల
అందుకే రుద్దె గదా సబ్బు బిళ్ళ!!

AP SCERT



https://amaravathiteacher.com

## వినండి - మాట్లాడండి



అ) గేయాన్ని అభినయిస్తూ పాడండి.

ఆ) పాఠం చిత్రాన్ని చూడండి. ఏం జరిగిందో చెప్పండి?

ఇ) మీ ఇంట్లో ఏయే పనులకు సబ్బులు వాడతారు?

ఈ) కింది పేరాను చదవగా విని ప్రశ్నలకు జవాబులు రాయండి.



బళ్ళో రాజు రబ్బరు బంతితో క్రికెట్ ఆట ఆడుకుని సాయంత్రానికి ఇంటికి చేరాడు. ఒళ్ళంతా చెమట పట్టి ఉండడాన్ని అమ్మ చూసింది. స్నానాల గదికి వెళ్ళి ఒళ్ళంతా మురికి వదిలేలా సబ్బుతో రుద్ది, స్నానం చేయమని చెప్పింది. కుళాయి వద్ద కుమార్తె కళావతి చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవడాన్ని గమనించింది. నీళ్ళను పొదుపుగా వాడమని చెప్పింది. తర్వాత ఇంట్లో ఉన్న మాసిన బట్టలన్నింటినీ తెచ్చి సబ్బుతో శుభ్రంగా ఉతికింది.

**1. క్రికెట్ ఆటను ఎవరు ఆడారు?** ( )

అ) అమ్మ ఆ) కళావతి ఇ) రాజు

**2. క్రికెట్ ఆటలో ఏ బంతిని వినియోగించారు?** ( )

అ) ప్లాస్టిక్ బంతి ఆ) రబ్బరు బంతి ఇ) కార్క్ బంతి

**3. అమ్మ కళావతితో వేటిని పొదుపుగా వాడమని చెప్పింది?** ( )

అ) సబ్బు ఆ) బట్టలు ఇ) నీళ్ళు

## చదవండి

**అ) పాఠంలో సబ్బుబిళ్ళ పదానికి సున్నా '○' చుట్టండి.**

**ఆ) కింది వాక్యాలు పాఠంలో గుర్తించి వాటి కింద గీత గీయండి. పాఠంలో బ ఒత్తు ( ్బ ), ళ ( ్ళ ) ఒత్తు అక్షరాలకు సున్నా '○' చుట్టండి.**

ఒళ్ళు రుద్దనేమో ఆ సబ్బు బిళ్ళ
సబ్బు రుద్దగానే ఆ కాకి పిల్ల
కాకికీ ముద్దు కదా కాకి పిల్ల




AP SCERT




https://amaravathiteacher.com

ఇ) కింది చిత్రాలు చూడండి. పదాలు చదవండి.



| స | బ్బు | బి | ళ్ళ |
|---|---|---|---|


సబ్బుబిళ్ళ




| ప | ళ్ళె | ం |
|---|---|---|

పళ్ళెం

ఈ) కింది చిత్రాలు చూడండి. పదాలను చదివి జతపరచండి.






కొబ్బరికాయ

గొళ్ళెం

కళ్ళు

మబ్బు





ఉ) కింది పదాలు చదవండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| దెబ్బ | ముళ్ళు | డబ్బు | కళ్ళెం | సిబ్బి రేకు | గుళ్ళోపెళ్ళి |
| దిబ్బ | కళ్ళు | సబ్బు | పళ్ళెం | గొబ్బి పాట | బళ్ళో చదువు |
| జబ్బ | కాళ్ళు | రుబ్బు | జోళ్ళు | రుబ్బు రోలు | కళ్ళజోడు |
| జుబ్బ | వాళ్ళు | దుబ్బు | నీళ్ళు | డబ్బు సంచి | కాలి జోళ్ళు |
| మబ్బు | వీళ్ళు | అబ్బాయి | పెళ్ళి | వెండి పళ్ళెం | కొబ్బరి నీళ్ళు |
| జబ్బు | రాళ్ళు | డబ్బాలు | కిళ్ళీ | తలుపుగొళ్ళెం | గులాబి ముళ్ళు |

APSCERT

ఊ) కింది వాక్యాలు చదవండి. సరైన వాటితో జత పరచండి.

సుబ్బులు, అబ్బులు సంతకు వెళ్ళారు. సంతలో సుబ్బులు సబ్బుబిళ్ళ కొన్నది. అబ్బులు కళ్ళజోడు కొన్నాడు. ఇంతలోనే ఆకాశంలో మబ్బులు వేశాయి. ఒక్కసారిగా వాన కురిసి సంతలో నీళ్ళు చేరాయి.

| | |
|---|---|
| 1. సుబ్బులు, అబ్బులు | కళ్ళజోడు కొన్నాడు. |
| 2. సుబ్బులు | సంతకు వెళ్ళారు. |
| 3. అబ్బులు | నీళ్ళు చేరాయి. |
| 4. మబ్బులు కురిసాయి | సబ్బుబిళ్ళ కొన్నది. |



https://amaravathiteacher.com

## రాయండి

అ) కింది అక్షరాలకు గుణింతాలను చేర్చి రాయండి. వాటితో పదాలు రాయండి.

| గుణింతం | ా | ి | ీ | ు | ూ | ె | ే | ై | ొ | ో | ౌ | ం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| బ్బ | బ్బా | | | | | | | | | | | |
| ళ్ళ | ళ్ళా | | | | | | | | | | | |

ఆ) గళ్ళలోని అక్షరాలతో పదాలు రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| క | ప్ప | వి | సు | న |
| కి | ళ్ళీ | మ | బ్బు | లు |
| రం | బొ | జ్జ | పే | గు |
| గ | బ్బి | లం | ను | జ్జు |
| ఉం | లి | కొ | బ్బ | రి |

కిళ్ళీ ____________ ____________

____________ ____________


____________ ____________

____________ ____________

AP SCERT

## సృజనాత్మకత

అ) ఇచ్చిన ఆధారాలతో చిత్రాన్ని గీయండి. రంగులు వేయండి. పేరు రాయండి.



## గబగబ పలకండి

సంతలో సుబ్బులు, అబ్బులు
సబ్బుబిళ్ళలు కొన్నారు.


## ఇది కూడా తెలుసుకోండి

పరిశుభ్రత, ఆరోగ్యం, చేతులు
శుభ్రపరచుకునే దశలు గురించి తెలుసుకోండి.




https://amaravathiteacher.com

# నేనేమి నేర్చుకున్నాను?

1)  ఇచ్చిన చిత్రానికి సరిపడే పదం ఏది? (   )

అ) పళ్ళెం ఆ) గొళ్ళెం ఇ) కళ్ళెం

2)  చిత్రానికి సరైన పదం రాయండి.

________

3) 'బ ఒత్తు' మరియు 'ళ' ఒత్తు'లు కలిగియున్న పదం ఏది? (   )

అ) రుబ్బు రోలు ఆ) కొబ్బరి నీళ్ళు ఇ) కొబ్బరికాయ

4) ఇచ్చిన పదాలను సరైన విధంగా జతపరిచి, ఖాళీలలో రాయండి.

సబ్బు పాట ________

గొబ్బి బిళ్ళ ________

5) చదివేటప్పుడు అక్షరాలు సరిగా కనిపించని వారికి ________ అవసరం. (   )

అ) కాలి జోళ్లు ఆ) కళ్ళజోడు ఇ) గులాబి ముళ్ళు

6) కింద ఇవ్వబడిన పదాలు సరిచేసి వాక్యం రాయండి.

ఎగురుతాయి చీకటిలో గబ్బిలాలు ________

7) నీటిని పొదుపుగా వాడాలి. ఎందుకో చెప్పండి?

## రంగాలతో (డొమైన్స్)పాఠ్యాంశాల అనుసంధానం:

| రంగాలు (డొమైన్స్) | అంశాలు / భావనలు / కృత్యాలు |
|---|---|
| 1. శారీరక అభివృద్ధి | సబ్బు బిళ్ళ గేయం అభినయంతో పాడడం, 'బ' ఒత్తు 'ళ' ఒత్తు అక్షరాలను, పదాలను రాయడం, కళ్ళజోడు చిత్రాన్ని గీయడం, రంగులు వేయడం. |
| 2. మేధోభివృద్ధి | సబ్బు బిళ్ళ గేయం విని పాడడం. 'బ' ఒత్తు 'ళ' ఒత్తు అక్షరాలతో పదాలు గుర్తించి చదవడం. |
| 3. సామాజిక భావోద్వేగ నైతిక అభివృద్ధి | సబ్బు బిళ్ళ గేయం పిల్లలందరూ రాగయుక్తంగా పాడడం. |
| 4. భాషాభివృద్ధి | సబ్బు బిళ్ళ అభినయగేయం పాడడం. చిత్రం గురించి మాట్లాడడం, 'బ' ఒత్తు 'ళ' ఒత్తు అక్షరాలు, పదాలు చదవడం, రాయడం. |
| 5. సౌందర్యాత్మక సాంస్కృతిక అభివృద్ధి | సబ్బు బిళ్ళ గేయం అభినయంతో రాగయుక్తంగా పాడడం, కళ్ళజోడు చిత్రాన్ని గీయడం, రంగులు వేయడం. |


AP SCERT




https://amaravathiteacher.com

# పద్య రత్నాలు

FZQ5L1



వెలుగు రాకముందె వేగ నిదురలెమ్ము
ప్రొద్దు బొడవ నిదుర బోవరాదు
సోమరితనమేల శుచిశుభ్రముల యందు
తెలిసి నడచుకొమ్ము తెలుగుబిడ్డ!



బడికి వెళ్ళుటకును గొడవ చేయగరాదు
తల్లిదండ్రి మాట తప్పరాదు.
పెద్దవారి మాట పెన్నిధి సమమౌను
తెలిసి మెలగ మేలు తెలుగు బాల!


AP SCERT




https://amaravathiteacher.com

# పద్య రత్నాలు

అన్నిదానములను నన్నదానమె గొప్ప
కన్నవారికంటె ఘనులు లేరు.
ఎన్న గురుని కన్న నెక్కువ లేరయా
విశ్వదాభిరామ వినురవేమ!



AP SCERT



కష్టపెట్టబోకు కన్నతల్లి మనసు
నష్టపెట్టబోకు నాన్నపనులు
తల్లిదండ్రులన్న దైవసన్నిభులురా
లలితసుగుణజాల! తెలుగుబాల!



https://amaravathiteacher.com

# * సూక్తులు *

- ❖ శ్రద్ధ ఉంటే ఓటమి ఉండదు.
- ❖ మంచి పనిని తక్షణం చేయాలి.
- ❖ ప్రార్థించే పెదవుల కన్నా సేవ చేసే చేతులే మిన్న.
- ❖ ద్వేషించే వారిని సైతం దీవించు.
- ❖ సోమరితనం పతనానికి దారి తీస్తుంది.
- ❖ ధర్మో రక్షతి రక్షితః
- ❖ అణుకువను మించిన భూషణం లేదు.
- ❖ మంచి పుస్తకాలే మంచి నేస్తాలు.
- ❖ పట్టుదలే అసలైన పెట్టుబడి.
- ❖ మంచి ఆరోగ్యం, తెలివి మనిషి జీవితంలో అందమైన వరాలు.



## తెలుగు అంకెలను నేర్చుకుందాం...

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ౧ | ౨ | ౩ | ౪ | ౫ | ౬ | ౭ | ౮ | ౯ | ౧౦ |
| | | | | | | | | | |
| | | | | | | | | | |
| | | | | | | | | | |

| 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 | 20 |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ౧౧ | ౧౨ | ౧౩ | ౧౪ | ౧౫ | ౧౬ | ౧౭ | ౧౮ | ౧౯ | ౨౦ |
| | | | | | | | | | |
| | | | | | | | | | |
| | | | | | | | | | |

AP SCERT



https://amaravathiteacher.com

# భావనాపటం

## 2 వ తరగతి
## భాషాభివృద్ధి

### 1. మౌఖిక భాష - సంభాషణ

- రోజువారీ సన్నివేశాలలో తేలికగా సంభాషించగలరు.
- 3–4 దశలతో కూడిన క్లిష్టమైన మౌఖిక సూచనలను అనుసరించగలరు.
- ఇతరులకు స్పష్టమైన మౌఖిక సూచనలు ఇవ్వగలరు.
- సంభాషణల్లో తగిన పదజాలాన్ని ఉపయోగించగలరు.

### 2. సృజనాత్మక & సౌందర్యాత్మక వ్యక్తీకరణ

- కవితలు, పాటలు, కథలను ఆస్వాదించగలరు .
- చిన్న కవితలు, పాటలు, కథలను సృష్టించగలరు.
- కళలు, నాటకం, కథ చెప్పడం ద్వారా ఆలోచనలు మరియు భావాలను వ్యక్తపరచగలరు.

### 3. పఠనా నైపుణ్యాలు

- చిన్న కథలు మరియు పాఠ్య భాగాలను సరైన ఉచ్చారణతో, తగిన విరామాలు మరియు స్వర మార్పులతో చదవగలరు.
- కథలోని పాత్రలు, కథాక్రమం, అర్థం చేసుకోగలరు.
- కవితలు, చిన్న వార్తా అంశాలు, సూచనలు మరియు సరళమైన నోటీసులు చదివి అర్థం చేసుకోగలరు.

### 4. ధ్వనుల అవగాహన

- పదాలలో ధ్వనులను విడదీయగలరు, కలపగలరు.
- ధ్వనులు (ఫోనిక్స్), అక్షర భాగాలు (సిల్లబుల్స్).
- తెలిసిన ధ్వనుల సహాయంతో కొత్త/అపరిచిత పదాలను చదవగలరు.

### 5. రచనా నైపుణ్యాలు

- పరిచయమైన అంశాలపై చిన్న పేరాగ్రాఫ్ రాయగలరు.
- చిన్న కథలను చెప్పగలరు.
- ప్రాథమిక విరామ చిహ్నాలను సరిగా ఉపయోగించగలరు.

### 6. పఠన అలవాట్లు - పదజాలం

- రోజువారీ సంభాషణకు సరిపడే పదజాలాన్ని ఉపయోగించగలరు.
- సందర్భాన్ని బట్టి కొత్త పదాల అర్థాన్ని ఊహించగలరు.
- వివిధ రకాల పిల్లల పుస్తకాలను చదవడంపై ఆసక్తి చూపుతారు.

AP SCERT



https://amaravathiteacher.com